యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 26 సోమవారం, సెప్టెంబర్ 28, 2026, పేజీలు - 04 వెల: 2/-

యువ వెలుగు

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

PRESS

మండలం | నియోజకవర్గం | జిల్లా

వారీగా రిపోర్టర్లు కావలెను

9908 502 602

సిరిసిల్ల వెళుతున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్

బహిరంగ లేఖ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు కేటీఆర్ బహిరంగ లేఖ
- నేతన్నల బకాయిలు చెల్లించి, నిలిచిన పథకాలు పునరుద్ధరించాలని ప్రశ్న
- రైతు బంధు, రుణమాఫీ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరిన కేటీఆర్
- 8 వేల ఎకరాల భూమి ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని నిలదీత

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల

ఉగ్రవాదంపై

భారత్ ఉక్కుపాదం



న్యూ ఢిల్లీ : ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్ర వాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధా నాన్ని పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవా దానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుం దనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిం దని తెలిపారు. 2016 పాకిస్థాన్?లో ఉగ్రశి బిరాలపై భారత సైన్యం జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ అందుకు నిదర్శనమని అని అన్నారు. గాంధీ జయంతి వేళ స్వచ్ఛతకు సంబంధించి ఆయన ఇచ్చిన నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని మోదీ, ప్రజలను కోరారు. 138వ 'మన్ కీ బాత్'లో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు.భారత సైనికులు నియంత్రణ రేఖ దాటి ఉగ్రవాద స్థావరాలపై చర్యలు చేపట్టడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని మోదీ అన్నారు. దేశం చాలా కాలంగా ఉగ్రదాడుల వల్ల ఎదుర్కొన్న బాధకు ఈ చర్య నిర్ణయాత్మక ప్రతిస్పందనగా నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం 2016లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ ప్రపంచం ముందు భారత్ ఉగ్రవాద వ్యతిరేక విధానానికి ఒక కొత్త ఉదాహరణగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్లోని ఉరీలో ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి జరిగింది. ఈ దాడికి ప్రతిస్పందనగా సెప్టెంబర్ 28-29 రాత్రి నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్లపై భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది.

రాహుల్ ఆరోపణలను ప్రజలు

అసహ్యించుకుంటున్నారు

హైదరాబాద్, సెప్టెంబర్ 27: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ను రాజీనామా చేయమనడం, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం నిబద్ధతను ప్రశ్నించడాన్ని బట్టి చూస్తే రాహుల్ గాంధీ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ఎన్నికల సంఘం పనిచేయదని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఎన్నికల సంఘం సరిగా పనిచేస్తున్నట్లు.. కాంగ్రెస్ ఓటమిపాలైతే ఎన్నికల సంఘంలో అక్రమాలు జరుగుతున్నట్లా.. అని కిషన్రెడ్డి ప్రశ్నించారు.ని, ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల సంఘాన్ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్, రాహుల్ చేస్తోన్న ఆరోపణలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని కిషన్రెడ్డి అన్నారు. ఈసీ అంశంలో కాంగ్రెస్కు

జాతీయస్థాయిలో మెరిసిన ఏపీ.. అధికారులకు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు

అమరావతి : డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలను సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ), సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐడపీఆర్) అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు.వివరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిమిత సంఖ్యలో ప్రకటించిన గోల్డ్ అవార్డులలో ఒకటి మన రాష్ట్రానికి దక్కడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఈ గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందుందో చాటుతోందని అన్నారు.

బీజేపీ ఓటు చోరీ చేసి మోసం చేసింది

సూర్యాపేట జిల్లా, సెప్టెంబర్ 27 :
బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. నిస్సదేహంగా రాహుల్ ప్రధాని కానున్నారని చెప్పుకొచ్చారు. (ఆదివారం) సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి ఉత్తమ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు.పేదలకు మంచి క్వాలిటీ సన్నబియ్యాన్ని అందిస్తున్నాం..పేదలకు మంచి క్వాలిటీ సన్నబియ్యాన్ని తాము అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో దేనికి పనికిరాని దొడ్డు బియ్యం అందించారని.. వాటిని అందరూ అమ్ముకునేవారని అన్నారు. దేశంలో చాలా చోట్ల బీజేపీ అధికారంలో ఉందని.. కానీ ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యాన్ని కాంగ్రెస్ మాత్రమే అందిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 90 శాతం మంది పేదలు సన్నబియ్యం తింటున్నారని చెప్పుకొచ్చారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఎందుకు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లాలో మూడు లక్షలపై చిలుకు కొత్త కార్డులు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పది లక్షల మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తవి లక్ష పైచిలుకు కార్డులు అందించామని తెలిపారు. దీని ద్వారా మూడు లక్షల మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీలో ఈ నెల 29న దళిత, ఆదివాసీ ఆత్మాభిమాన సమావేశం

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో ఈ నెల 29న దళిత, ఆదివాసీ ఆత్మాభిమాన సమావేశం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తెలిపారు. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్లో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ భేటీలో దళిత, ఆదివాసీల సమస్యలు, హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరుకా నున్నట్లు మల్లు రవి తెలిపారు. అలాగే కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు హాజరుకానున్నారని వెల్లడిం చారు. ఇటీవల ఉత్తరాఖండ్లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జరిగిన అవమానకర ఘటనపైనా చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా 'ఖర్గేను అవమానించడం అంటే యావత్ దళిత వర్గాన్ని అవమానించడమే' అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, సామాజిక వివక్ష, వారి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఎంపీ రవి తెలిపారు. అలాగే ఆయా అంశాలకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. అదేవిధం గా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమగ్రంగా, సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కోరనున్నట్లు ఎంపీ మల్లు రవి వెల్లడించారు.

20 ఏళ్లయినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 27: తెలంగాణ అస్తిత్వం అంటే అమరవీరులు మాత్రమేనని, కేసీఆర్ కాదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. (ఆదివారం) సీఎల్పీ మీడియా సెంటర్ వేదికగా ఆయన బీఆర్ఎస్పై తీవ్రంగా మండిపడ్డారు. చావు నోట్లో కేసీఆర్ తలకాయ పెడితే తెలంగాణ వచ్చిందనేది అబద్ధమని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వక పోతే కేసీఆర్ ఎక్కడ తలకాయ పెట్టినా ఉపయో గం ఉండదని విమర్శించారు. తెలంగాణ అంటే తామే అన్న కల్వకుంట్ల కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాతాళానికి తొక్కారన్నారు. అలాగే ఈ సెప్టెంబర్లోనే రేవంత్ అడుగు సిరిసిల్లలో పడబోతోందని తెలిపారు. బంధువులు, అనుచరులతో కేసీఆర్ నిర్మించుకుంటున్న సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ కేటీఆర్ను తీవ్రంగా విమర్శించారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తానని చెప్పి.. కేటీఆర్ తెలంగాణ ద్రోహిగా మారారని ధ్వజమెత్తారు. 'కేటీఆర్ మమ్మల్ని బెదిరిస్తావా..? ముందు నీ భవిష్యత్తు చూసుకో. రెండేళ్లే కాదు ఇరవై ఏళ్ల తరువాత కూడా మీ పార్టీ అధికారంలోకి రాదు'అంటూ ఆయన ఫైరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతితో సంపాదించిన డబ్బుతో విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దళితుణ్ని సీఎం చేస్తానన్న కేసీఆర్.. గెలిచిన తరువాత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దళితులకు భూమి ఇవ్వకపోగా.. వారికి ఇందిరమ్మ ఇచ్చిన భూములను బీఆర్ఎస్ నేతలు లాక్కున్నారని మండిపడ్డారు.అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు.. ఇలా వేటినీ వదలకుండా బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. అలాంటి కోట్ల రూపాయల విలువ చేసే భూములను హైడ్రా విముక్తి చేసిందని చెప్పారు. భూములను ఆక్రమించుకున్న తెలంగాణ ద్రోహులను కేసీఆర్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన విమర్శించారు.

భూ సమస్యల పరిష్కారమే

ప్రధాన లక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 27:
దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఖూజ పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని ఆదేశించింది. ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. +ూ 455, 456, 747, 92 కింద పెండింగ్లో ఉన్న దరఖా స్తులను పరిశీలించి.. అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఇందుకో సం.48062 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. 2016లోనే దీనికి సంబంధించిన +ూ జారీ చేసినప్పటికీ గత ప్రభుత్వం దానిని అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న అర్హత కలిగిన ఖూజ కేసులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా 22-ూ భూ సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగు లేటి వెల్లడించారు. ఇప్పటికే +ూ 118, +ూ 76లకు అనుగుణంగా కీలక ఉత్తర్వులు జారీ చేశామని, 22-ూ జాబితాలో ఉన్నప్పటికీ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి కల్పించినట్లు తెలిపారు. తాజాగా ఖూజ పెండింగ్ దరఖాస్తులపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో భూ సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడిందన్నారు. మిగిలిన 22ఎ సమస్యలను కూడా ఫాస్ట్ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన నుండి విమజ్జనం వరకు నిర్వాహణకు సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు: పోలీస్ కమిషనర్ వెల్లడి

- నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో నిజామాబాద్,
- ఆర్మూర్ మరియు బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతీష్టాపన నుండి నిమజ్జనం వరకు పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం జరిగింది.

నిజామాబాద్: నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో 5811 గణేష్ విగ్రహాలు ప్రతిష్టించడం జరిగింది. ప్రతిష్టాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9 మరియు 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగింది. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం జరిగింది. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి వద్ద కూడా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బాసర , ఉమ్మెడ ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన మరియు నిమజ్జనం వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి , విగ్రహా గణేష్ కమిటీలు , మజీద్ కమిటీలు, మరియు అన్నిమతాల ప్రజలు , ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం జరిగింది. అదే విధంగా వివిధ శాఖల అధికారులు / సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ, గ్రామ పంచాయతి మున్సిపాలటి , అబ్కారీ శాఖ, ఫైర్ సర్వీస్ మరియు ఎన్.సి.సి, ఎస్.ఎస్.ఎస్, గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగింది. మరియు పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా / ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగింది. ఈ శుభ సందర్బంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నట్లు గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., గారు తెలవడం జరిగింది.

ఇట్లుపోలీస్ పి.ఆర్.ఓపోలీస్ కార్యాలయం నిజామాబాద్

రెడ్డి రాజుల రమేష్‌ను పరామర్శించిన దావెరా అనిల్ కుమార్..

జనగామ జిల్లా: దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డి రాజుల రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.అందులో భాగంగానే పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్ రమేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాసంపల్లి మహేందర్,యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు ఉప్పుల ప్రకాష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

కార్ ఎక్కిన మణికొండ కాంగ్రెస్ నాయకులు

మణికొండ: మణికొండలో రాజకీయ కీలక మలుపు పరిణామంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి. సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు మాజీ ఎమ్.పి.టీ.సి.లు బి. రాజు, పాపాలాల్ సింగ్ మణికొండ మాజీ సర్పంచ్ లు యాలాల నరేష్, బి. జైహింద్ రావు, మణికొండ మాజీ కౌన్సిలర్ యాలాల లావణ్య, చిత్తల రాజేందర్ గౌడ్, బి. అజయ్, బి. శ్రీనివాస్, ఎం. రామకృష్ణారెడ్డి, టి గోవిందు, కాల్వ రమేష్ కాంగ్రెస్ తదితర ఇతర నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో, రాజేంద్రనగర్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున శంషాబాద్ లో గల భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టును పుపాలగూడ మీదుగా ఎర్పోర్ట్ వరకూ పొడిగించడానికి గాను సర్వం సిద్ధం చేయగ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే ప్రాజెక్టు విఫలం చేయడం అందుకు స్థానిక శాసన సభ్యుడు గమ్మున ఉండడం వింతలో వింత కాగా, ప్రస్తుత తరుణంలో ప్రజానీకం కరెంటు కోతలకు, ట్రాఫిక్ సమస్యలకు, రియల్ ఎస్టేట్ పడిపోయి ఇబ్బందులు పడడం మామూలు విషయంగా మారింది. ఇక మూసి సమస్య పరిష్కారం నిమిత్తం గత ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా 16 వేల కోట్లు మంజూరు చేయడమే కాకుండా 32 ఎస్ టి పి లు కట్టడం జరిగాయని తత్పర్యంతం ఒక్క ఇటుక కూడా కట్టిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇక అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు ఇక్కడ అనుముల రాజ్యాంగం ఏర్పాటైనదని పరిణామాల ప్రకారం భూములు గుంజుకొవడం తప్ప మరేమీ లేదని పైపెచ్చు పేదలకు డబల్ బెడ్ రూమ్ లు క్రొత్తగా కట్టిన పాపన పోలేదని ప్రస్తావించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఫార్మాసిటీకి బదులు ఫ్యూచర్ సిటీ కడుతామని ప్రగల్బలు పలుకుతున్నారని, అది ఎప్పటికీ సాధ్యం కాదని తెలిపారు.

మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

కడవెండి గ్రామ ప్రజల డిమాండ్



కడవెండి గ్రామ సర్పంచ్

కడవెండి: తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య జన్మించిన కడవెండి గ్రామం పోరాటాల పురిటిగడ్డగా ప్రత్యేక గుర్తింపు పొందింది. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించారు.నాటి దొరల పెత్తనం, వెట్టిచాకిరి, అణచివేతలకు వ్యతిరేకంగా పేద ప్రజల హక్కుల కోసం దొడ్డి కొమురయ్య పోరాడారు. ఈ పోరాటంలో ఆయన ప్రాణత్యాగం చేసి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఆయన అమరత్వానికి కడవెండి గ్రామం సాక్ష్యంగా నిలిచింది.ఇలాంటి చారిత్రక నేపథ్యం కలిగిన కడవెండి గ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా చరిత్రలోనే కాకుండా తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో కూడా ప్రత్యేక స్థానం కలిగి ఉంది. దొడ్డి కొమురయ్య త్యాగాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు ఒక చారిత్రక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కడవెండి గ్రామ ప్రజలు, మేధావులు, విద్యావంతులు, ఉద్యమకారులు అభిప్రాయపడుతున్నారు.వరంగల్ మామునూరు విమానాశ్రయానికి 'దొడ్డి కొమురయ్య విమానాశ్రయం'గా పేరు పెట్టాలని కడవెండి గ్రామ ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య పేరును మామునూరు విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన త్యాగానికి సముచిత గౌరవం లభిస్తుందని, తెలంగాణ పోరాట చరిత్రను భావితరాలకు మరింతగా పరిచయం చేయగలమని వారు పేర్కొన్నారు.ఈ డిమాండ్‌కు కడవెండి గ్రామ ప్రజలతో పాటు గ్రామ మేధావులు, విద్యావంతులు, ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు మద్దతు తెలుపుతున్నారు.

--లిబాషీ పాక రాములు,గ్రామ సర్పంచ్, కడవెండి

విద్యా సేవా రత్న అవార్డుతో మల్లం వెంకటేశం గౌడ్ కీ సత్కారం

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మల్లం. వెంకటేశం గౌడ్‌ను ప్రతిష్ఠాత్మక "విద్యా సేవా రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య మరియు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, నాణ్యమైన విద్యా ప్రోత్సాహం, విద్యారంగ అభివృద్ధికి గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మల్లం వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ, తన విద్యా సేవలను గుర్తించి "విద్యా సేవా రత్న" అవార్డుతో సత్కరించడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉందని, భవిష్యత్తులోనూ విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.కార్యక్రమంలో ుూహీూ, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యారంగ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్ పరిచయం.. ట్రేడింగ్ పేరుతో డాక్టర్‌కు రూ.14.61 కోట్ల టోకరా..



హైదరాబాద్: తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలో రికార్డు స్థాయి భారీ మోసం వెలుగు చూసింది. ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ మాటలు నమ్మిన ఓ 44 ఏళ్ల డాక్టర్ ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నాడు. అధిక లాభాల ఆశతో ఆన్‌లైన్ ట్రేడింగ్ మాయలో పడి విడతల వారీగా నగదు చెల్లించాడు. చివరికి మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటన నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.హైదరాబాద్‌లోని ఎర్రగడ్డకు చెందిన డాక్టర్‌కు కొన్నాళ్ల కిందట ఫేస్‌బుక్ ద్వారా ఓ మహిళ పరిచయమైంది. కొంతకాలం తర్వాత ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని వైద్యుడిని ఆమె నమ్మించింది. ఓ నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ లింకులను అతనికి పంపింది. అనంతరం ఆ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెడితే మంచి ఆదాయం వస్తుందని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. తొలుత డాక్టర్‌తో చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించారు. అనంతరం పెట్టుబడులపై లాభాలు వచ్చినట్లు వెబ్‌సైట్‌లో చూపిస్తూ మరింత మొత్తాన్ని పెట్టేలా ప్రోత్సహించారు. ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తున్నాయనే నమ్మకంతో డాక్టర్ విడతల వారీగా పెద్ద మొత్తంలో డబ్బును డిపాజిట్ చేశారు.ఈ విధంగా డాక్టర్ నుంచి సైబర్ కేటుగాళ్లు మొత్తం రూ.14.61 కోట్లు పెట్టుబడిగా పెట్టించారు. కొంతకాలం తర్వాత లాభాలను తీసుకునేందుకు వైద్యుడు ప్రయత్నించగా సమస్యలు ఎదురయ్యాయి. దీంతో మోసపోయినట్లు గుర్తించిన డాక్టర్.. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఫేస్‌బుక్ పరిచయాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో నమ్మించడం, నకిలీ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెట్టించడం వంటి అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. రూ.14.61 కోట్లు భారీ మొత్తం కావడంతో తెలంగాణలోని సైబర్ మోసాల్లో ఇది అతి పెద్ద ఘటనగా నిలిచినట్లు తెలుస్తోంది.

తెలంగాణలో కొత్తగా 41 బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ : తెలంగాణ ప్రోహిబిషన్ ి ఎక్సైజ్ శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్, వివిధ మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల పరిధిలో కొత్తగా 2దీ బార్ల ఏర్పాటుకు ముందస్తు అనుమతి మంజూరు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు.?ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 41 కొత్త 2దీ బార్లను మంజూరు చేయనున్నారు. ఇందులో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో 1 బార్, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 2 బార్లను నోటిఫై చేసినట్లు అధికారులు తెలిపారు.ముఖ్య వివరాలు: దరఖాస్తు రుసుము: ప్రతి దరఖాస్తుకు 1,00,000/- (నాన్-రిఫండబుల్).దరఖాస్తు విధానం: తెలంగాణ ఎక్సైజ్ నిబంధనలు, 2005 ప్రకారం నిర్దేశిత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలి.స్వీకరణ వేళలు: పని దినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.చివరి తేదీ: 12-10-2026, సాయంత్రం 5:00 గంటల వరకు.లాటరీ ద్వారా ఎంపిక: 16-10-2026, ఉదయం 11:00 గంటలకు.దరఖాస్తులు సమర్పించాల్సిన ప్రదేశాలు:ఆసక్తి ఉన్న అభ్యర్థులు నిబంధనలు పరిశీలించి, క్రింది కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయవచ్చు:జిల్లా ప్రోహిబిషన్ ి ఎక్సైజ్ అధికారి కార్యాలయం, ఫ్యూచర్ సిటీ.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ి ఎక్సైజ్ కార్యాలయం, రంగారెడ్డి డివిజన్.కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ి ఎక్సైజ్ కార్యాలయం, అబ్కారీ భవన్, నాంపల్లి, హైదరాబాద్.మరిన్ని వివరాలకు తెలంగాణ ప్రోహిబిషన్ ి ఎక్సైజ్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరని చేవెళ్ల ప్రోహిబిషన్ ి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నెక్నాంపూర్ -- మణికొండలో చెడ్డీ గ్యాంగ్ కలకలం

నెక్నాంపూర్, మణికొండ పరిధిలోని వార్డు 128లో చెడ్డీ గ్యాంగ్ అనుమానితుల సంచారం కలకలం రేపింది. తెల్లవారుజామున సుమారు 3:20 గంటలకు ఫ్లోటిల్లా అపార్ట్‌మెంట్స్‌లోకి సుమారు ఆరుగురు అనుమానితులు ప్రవేశించినట్లు సమాచారం.వారు అపార్ట్‌మెంట్ వెనుక వైపు లేక్‌సైడ్ ఫెన్సింగ్‌ను కత్తిరించి లోపలికి ప్రవేశించి, జ బ్లాక్‌లోని ఒక ఫ్లాట్‌లో చోరీకి పాల్పడినట్లు సమాచారం. వారిని గమనించిన మరో నివాసిపై వారు దూకుడుగా ప్రవర్తించి, ఆయుధాలతో దాడికి ప్రయత్నించినట్లు సమాచారం.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నివాసితుల నుంచి వివరాలు సేకరించి, ఫుటేజీని పరిశీలిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్, మణికొండ, నెక్నాంపూర్ మరియు పరిసర కాలనీల్లో, ముఖ్యంగా నాలాలు, చెరువు/లేక్‌సైడ్ ప్రాంతాలు మరియు నిర్మానుష్య ప్రదేశాల వద్ద రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వారిని నేరుగా ఎదుర్కోకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.

అన్నీ ఇచ్చినా ఆబ్సెంట్ జాబితాలోకి - అడిగితే కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చారు. బీఎల్‌వోలు ఆ ఎన్యూమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రచురించాలి.ఆపై అనామలీస్, 2002-సర్ మ్యాపింగ్‌లో తేడాలుంటే వారికి నోటీసులు ఇవ్వాలి. లేదంటే ఆ ఎన్యూమరేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నట్లు లెక్క. అయితే, చిరునామా దొరకలేదన్న కారణంతో ఈ నలుగురి పేర్లను ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) జాబితాలో చేర్చారు. ఈ తరహాలోనే ఈ పోలింగ్ బూత్ పరిధిలో 598 మంది ఓటర్లకు ఇదే పరిస్థితి ఎదురైంది.సమస్య ఏమిటని ప్రశ్నిస్తేఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఎల్‌వోలు సూచిస్తున్నారు. తెలంగాణలో 'సర్' తప్పిదాల పరంపరలో ఇదొకటి. ఎన్యూమరేషన్? పత్రాలను సమర్పించిన ఓటర్లనూ ఏఎస్?డీడీ జాబితాలో ఉంచి ముసాయిదా జాబితాలో ప్రచురించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,64,87,213 ఎన్యూమరేషన్ పత్రాలకు డిజిటలైజేషన్ చేశారు.ఓటర్లు సమర్పించిన పత్రాల్లో అనుమానాలున్న 92.87 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందించారు. అన్‌కలెక్టబల్ విభాగం కింద శాశ్వతంగా చిరునామా మారడం, చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) కింద మరో 73.39 లక్షల మంది ఓటర్లను తొలగించారు.బీఎలవోలు అప్‌లోడ్‌చేయలేదని విమర్శలుఏకపక్షంగా ఓటర్లను తొలగించారని, బీఎల్‌వోలు అనేక ప్రాంతాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను అందించలేదని రాజకీయ పార్టీలు ఆరోపించాయి. వివిధ ప్రాంతాల్లో ఓటర్లు పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు. అయినా బీఎల్‌వోలు వాటిని అప్‌లోడ్ చేయలేదని విమర్శలొస్తున్నాయి. ఏఎస్‌డీడీ జాబితాపై మరోసారి విచారణ చేపట్టాలని రాజకీయ పార్టీలు చీఫ్ ఎలక్టోరల్ అధికారికి వినతి పత్రాలు సమర్పించాయి. అయితే చివరి తేదీల్లో ఓటర్ల నుంచి వందల సంఖ్యలో ఎన్యూమరేషన్? పత్రాలు వచ్చాయి. దీంతో బీఎల్‌వోలు కొన్నింటిని మాత్రమే అప్‌లోడ్ చేసి మిగతావాటిని వదిలేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ సమస్య నెలకొంది.సక్రమంగా అమలు కావడం లేదునోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి బీఎల్?వోలు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారికి నోటీసులను అందించాలని ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నారు. అయితే ఈ ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదు. అనేక ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లడం లేదు. వీరంతా దగ్గరలోని ఓ కమ్యూనిటీ భవనాల్లో కూర్చొని నోటీసులు తీసుకోవాలంటూ ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. దీంతో వీలైన వాళ్లు వెళ్తున్నారు. అవగాహన లేని వారు, దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఊరుకుంటున్నారు.రాష్ట్రంలో మొత్తం 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించారు. అయితే ఇంకా దాదాపుగా 10 లక్షల మందికి అవి అందలేదు. మరో 40 లక్షల మందికి ఇచ్చిన నోటీసుల గడువు ముగియడంతో వాటిని రద్దు చేసినట్లు సర్? గణాంకాలు చెబుతున్నాయి.

భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి.. పరీవాహక ప్రాంతాలకు హెచ్చరిక

భద్రాచలం: భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

బొల్లారం ఆయుధాల చోరీ కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22: బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ కేసులో నిందితుడు మల్లేష్‌ను విచారించిన పోలీసులు.. అతడి నుంచి పలు సంచలన విషయాలు రాబట్టారు. నాలుగు నెలల ముందే అతడు ఈ ఆయుధాల చోరీకి పథక రచన చేసినట్లు బొల్లారం పోలీసులు గుర్తించారు.ఆదివారం.. సెలవు దినం కాబట్టి ఆ రోజే ఆయుధాలను చోరీ చేయాలని అతడు ముందుగా ప్లాన్ వేశాడని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం రోజు గార్డ్ ఇన్‌చార్జ్‌లు, ఆర్మీ అధికారుల కదలికలు తక్కువగా ఉంటాయని అతడు గుర్తించి.. ఈ నిర్ణయం తీసుకున్నాడని వివరించారు. దీంతో ఆ రోజే ఆయుధాల చోరీకి అతడు స్కెచ్ వేశాడని చెప్పారు.అలాగే చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు విక్రయించాలని మల్లేష్ భావించాడని పోలీసులు పేర్కొన్నారు. అందుకోసం ఆయుధాలు కొనుగోలు చేసే వ్యక్తుల కోసం సోషల్ మీడియాలో అతడు తీవ్రంగా వెతికినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. తద్వారా వచ్చిన నగదుతో తన ఆర్థిక నష్టాలను పూడ్చుకోవాలని మల్లేష్ నిర్ణయించాడని అన్నారు. మూడేళ్ల పాటు సర్వీస్ ఉన్నప్పటికీ.. విధుల నుంచి తొలగించడంతో ఆర్మీ అధికారులపై మల్లేష్ కక్ష పెంచుకున్నాడని తెలిపారు.దీంతో మద్రాస్ బెటాలియన్ నుంచి ఆయుధాలు చోరీ చేయడం ద్వారా ఆ అధికారుల ప్రతిష్ఠ దెబ్బతీయాలని మల్లేష్ ఈ పథకం వేశాడని వివరించారు. దాదాపు 16 ఏళ్ల పాటు మద్రాస్ రెజిమెంట్‌లో మల్లేష్ విధులు నిర్వహించాడని పోలీసులు చెప్పారు.మద్రాస్ రెజిమెంట్‌లో సీసీటీవీ కెమెరాలు.. ఎప్పుడు ఆఫ్ చేస్తున్నారంటూ వారిని మల్లేష్ ఆరా తీసిన వారు వెల్లడించారు.

'ది ప్యారడైజ్' చూసిన కేటీఆర్.. 'ఆ డైలాగ్ చెప్పిందెవరో మీకు తెలుసుగా?'

హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలతో కలిసి 'ది ప్యారడైజ్' చూసిన కేటీఆర్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నటుడు నానిపై ప్రశంసల వర్షం కేసీఆర్‌ను పోలిన పాత్రధారి ప్రియదర్శికి ప్రత్యేక అభినందనలు సినిమాలోని ఓ డైలాగ్‌ను ప్రస్తావిస్తూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాని హీరోగా వచ్చిన 'ది ప్యారడైజ్' సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని సుదర్శన్ థియేటర్‌లో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించిన ఆయన, సినిమాలోని ఓ పవర్‌ఫుల్ డైలాగ్‌ను ప్రస్తావిస్తూ 'అదే ఎవరో మీకు తెలుసు' అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినిమా చూసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు అభినందనలు తెలిపారు. అస్తిత్వం కోసం ఆరాటం, అణిచివేతపై పోరాటాన్ని సినిమాలో బలంగా చూపించారని ప్రశంసించారు. హీరో నాని తన మిత్రుడని, కథానాయకుడి పాత్రలో జీవించారని

కొనియాడారు. సందర్భం వచ్చినప్పుడు గడ్డిపోచలు కూడా గడ్డపారలుగా మారతాయనే సందేశం బాగుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్‌ను పోలిన పాత్రలో నటించిన ప్రియదర్శికి కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'చావు నోట్లో తల పెట్టయినా... మీకు గుర్తింపు తెస్తా!!' అనే డైలాగ్‌ను గుర్తుచేస్తూ.. 'ఆ డైలాగ్ చెప్పింది ఎవరో మీకు తెలుసు కదా' అని వ్యాఖ్యానించారు. నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' చిత్రం అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నేపథ్యంలో రూపొందింది. సినిమాలో మాజీ సీఎం కేసీఆర్‌ను పోలిన పాత్ర ఉండటంతో విడుదలకు ముందే బీఆర్ఎస్ వర్గాల్లో, అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే.

ఫేస్‌బుక్ పరిచయం.. ట్రేడింగ్ పేరుతో డాక్టర్‌కు రూ.14.61 కోట్ల టోకరా.

హైదరాబాద్: తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలో రికార్డు స్థాయి భారీ మోసం వెలుగు చూసింది. ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ మాటలు నమ్మిన ఓ 44 ఏళ్ల డాక్టర్ ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నాడు. అధిక లాభాల ఆశతో ఆన్‌లైన్ ట్రేడింగ్ మాయలో పడి విడతల వారీగా నగదు చెల్లించాడు. చివరికి మోస పోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటన నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.హైదరాబాద్‌లోని ఎర్రగడ్డకు చెందిన డాక్టర్‌కు కొన్నాళ్ల కిందట ఫేస్‌బుక్ ద్వారా ఓ మహిళ పరిచయమైంది. కొంతకాలం తర్వాత ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని వైద్యుడిని ఆమె నమ్మించింది. ఓ నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ లింకులను అతనికి పంపింది. అనంతరం ఆ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెడితే మంచి ఆదాయం



వస్తుందని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. తొలుత డాక్టర్‌తో చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించారు. అనంతరం పెట్టుబడులపై లాభాలు వచ్చినట్లు వెబ్‌సైట్‌లో చూపిస్తూ మరింత మొత్తాన్ని పెట్టేలా ప్రోత్సహించారు. ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తున్నాయనే నమ్మకంతో డాక్టర్ విడతల వారీగా పెద్ద మొత్తంలో డబ్బును డిపాజిట్ చేశారు.ఈ విధంగా డాక్టర్ నుంచి సైబర్ కేటుగాళ్లు మొత్తం రూ.14.61 కోట్లు పెట్టుబడిగా పెట్టించారు. కొంతకాలం తర్వాత లాభాలను తీసుకునేందుకు వైద్యుడు ప్రయత్నించగా సమస్యలు ఎదురయ్యాయి. దీంతో మోసపోయినట్లు గుర్తించిన డాక్టర్.. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఫేస్‌బుక్ పరిచయాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో నమ్మించడం, నకిలీ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెట్టించడం వంటి అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. రూ.14.61 కోట్లు భారీ మొత్తం కావడంతో తెలంగాణలోని సైబర్ మోసాల్లో ఇది అతి పెద్ద ఘటనగా నిలిచినట్లు తెలుస్తోంది.

పోలీసోళ్లు మనుషులా.. పశువులా..? వినయ్ భాస్కర్‌పై దాడిపై మహిళల ఆగ్రహం

వరంగల్ : ఎంజీఎం హాస్పిటల్‌లోని పైకప్పు పెచ్చులు ఊడి గాయాలైన రోగుల పరిస్థితి తెలుసుకునేందుకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఎంజీఎం ఆసుపత్రిలో వెళ్లే క్రమంలో ఆయనను అడ్డుకున్న పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని తెలిసిందే. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వినయ్ భాస్కర్ కడుపులో తన్నారు. పోలీసులు కడుపులో తన్నారని, దాడిలో తన చేయి విరిగిందంటూ వినయ్ భాస్కర్ కంటతడి పెట్టుకున్నారు.కాగా ఈ ఘటనపై అక్కడే ఉన్న మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంజీఎం ఆసుపత్రి వద్ద వినయ్ భాస్కర్‌ను అడ్డుకొని దాడి చేసిన పోలీసుల తీరుపై మండిపడ్డారు. పోలీసులకేంది.. ఎందుకు ఆపాలి.. వాళ్లను ఎందుకు కొట్లాలి. పోలీసులు ఎందుకు ఆపాలి వాళ్లను.. మనుషులా.. దున్నపోతులా..? ఆయన మా న్యాయం మాకు చేస్తుండు.. పోలీసోళ్లు కొట్టుడు అవసరమా..? వీళ్లను తీసేయాలంటూ ఫైర్ అయ్యారు.ప్రవర్తనపై బీఆర్ఎస్ నేతలతోపాటు స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

ఫాం పాండ్‌లపై రైతుల ఆసక్తి

ఇల్లంతకుంట(కరీంనగర్): చేనులో పడిన వర్షపు నీరు వృథాగా పోనివ్వకుండా అక్కడే నీటిని నిలువ చేసుకునేందుకు నిర్మిస్తున్న ఫాం పాండ్‌లపై రైతులు ఆసక్తి కనబర్చుతున్నారు. పంటల సాగుసమయంలో వర్షాలు సకాలంలో కురవకపోవడం, పంటవేసిన తర్వాత వర్షం పడకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులను అధిగమించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వీబీజీరాంజీ పథకం క్రింద రైతులు ఫాంపాండ్‌లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది.రైతులు ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండానే ఉపాధిహామీ కూలీల ద్వారా దీన్ని నిర్మిస్తున్నారు. 8మీటర్ల పొడవు, 8మీటర్ల వెడల్పుతో 6ఫీట్ల లోతుతో వరదనీరు వచ్చే ప్రాంతంలో కూలీలతో గుంత తవ్వడంతో పాటు ఇన్‌లెట్, అవుట్‌లెట్‌లను నిర్మిస్తారు. దీనికి ప్రభుత్వం ఉపాధిహామీ కూలీ లకు రూ. 50వేలు ఖర్చు చేస్తుంది. భూమికోతకు గురికాకుండా రాతి కట్టడం వల్ల నీరు ఎక్కువ రోజులు నిలువ ఉంటుంది.ఫాంపాండ్‌ల నిర్మాణాలలో రైతుల ఆసక్తుల మేరకు కొలతలను ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలోని ముస్కానిపేట, ఇల్లంతకుంట, జంగమరెడ్డిపల్లె, గాలిపెల్లి తదితర గ్రామాలలో ఇప్పటికే 24ఫాంపాండ్‌ల నిర్మాణాలు జరిగాయి. ఇవే కాకుండా అనంతగిరి, సిరికొండ గ్రామాల్లో కమ్యూనిటీ ఫాంపాండ్‌ల పనులు కొనసాగుతున్నాయి. వీటి నిర్మాణాల వల్ల రైతులకు ప్రయోజనాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు

20 ఏళ్లయినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

హైదరాబాద్, సెప్టెంబర్ 27: తెలంగాణ అస్తిత్వం అంటే అమరవీరులు మాత్రమేనని, కేసీఆర్ కాదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. (ఆదివారం) సీఎల్పీ మీడియా సెంటర్ వేదికగా ఆయన బీఆర్ఎస్‌పై తీవ్రంగా మండిపడ్డారు. చావు నోట్లో కేసీఆర్ తలకాయ పెడితే తెలంగాణ వచ్చిందనేది అబద్ధమని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ ఎక్కడ తలకాయ పెట్టినా ఉపయోగం ఉండదని విమర్శించారు. తెలంగాణ అంటే తామే అన్న కల్వకుంట్ల కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాతాళానికి తొక్కాంన్నారు. అలాగే ఈ సెప్టెంబర్‌లోనే రేవంత్ అడుగు సిరిసిల్లలో పడబోతోందని తెలిపారు. బంధువులు, అనుచరులతో కేసీఆర్ నిర్మించుకుంటున్న సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ కేటీఆర్‌ను తీవ్రంగా విమర్శించారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తానని చెప్పి.. కేటీఆర్ తెలంగాణ ద్రోహిగా మారారని ధ్వజమెత్తారు. 'కేటీఆర్ మమ్మల్ని బెదిరిస్తావా..? ముందు నీ భవిష్యత్తు

చూసుకో. రెండేళ్లే కాదు ఇరవై ఏళ్ల తరువాత కూడా మీ పార్టీ అధికారంలోకి రాదు'అంటూ ఆయన ఫైరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతితో సంపాదించిన డబ్బుతో విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దళితుణ్ని సీఎం చేస్తానన్న కేసీఆర్.. గెలిచిన తరువాత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దళితులకు భూమి ఇవ్వకపోగా.. వారికి ఇందిరమ్మ ఇచ్చిన భూములను బీఆర్ఎస్ నేతలు లాక్కున్నారని మండిపడ్డారు.అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు.. ఇలా వేటినీ వదలకుండా బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. అలాంటి కోట్ల రూపాయల విలువ చేసే భూములను హైడ్రా విముక్తి చేసిందని చెప్పారు. భూములను ఆక్రమించుకున్న తెలంగాణ ద్రోహులను కేసీఆర్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన విమర్శించారు.

వైసీపీకి మరో బిగ్ షాక్.. కీలక నేతల రాజీనామా

విజయనగరం జిల్లా, సెప్టెంబర్ 27
మంత్రి బొత్స సత్యనారాయణ ఎంత కట్టడి చేస్తున్నా వైసీపీలో రాజీనామాల జోరు తగ్గట్లేదు. చీపురపల్లి నియోజకవర్గం మెరకముడిదాంలో 13 గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామాల బాట పట్టారు.మాజీ జడ్పీటీసీతో పాటు వైసీపీ నేత కోట్ల విశ్వేశ్వరరావు(వెంకట్రావు)తో పాటు పలువురు జగన్ మోహన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీ నేత మజ్జి శ్రీనివాసరావు వెంట నడుస్తామని వైసీపీ శ్రేణులు ప్రకటించారు. వరుసగా నేతలు రాజీనామాలు చేస్తోండటంతో వైసీపీ హై కమాండ్ దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంది.

విజయవాడలో సచివాలయ ఉద్యోగుల ధర్నా - సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

విజయవాడ: పదోన్నతులు కల్పించడం సహా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇవాళ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడ ధర్నా చౌక్ వద్దకు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకోవడంతో అలంకార్ కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బలవంతంగా వారిని తరలించేందుకు యత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.సచివాలయ
ఈ క్రమంలో ఉద్యోగులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కొంతమంది మహిళా ఉద్యోగులను బలవంతంగా వాహనాలు ఎక్కించినా వారిలో పలువురు బస్సు కిటికీల్లో నుంచి కిందికి దూకేశారు. మరికొంతమందిని తరలించాలని చూసినా వాహనాలకు ఉద్యోగులు అడ్డుపడ్డారు. దీంతో చేసేది లేక పోలీసులు చేతులెత్తేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఇవ్వాల్సిన పదోన్నతులతో పాటు ఇతర అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో ఎంత చెప్పినా వారు వినకపోవడంతో యూనియన్ నాయకులు, సచివాలయ ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలించారు."గత ఏడు సంవత్సరాల క్రితం సచివాలయ ఉద్యోగులుగా రిక్రూట్ అయ్యాం. ఇప్పటికీ మా ప్రమోషన్లపై ఎలాంటి స్పష్టత లేదు. ఎన్నిసార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చాం. మాకు నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయాలి. తొమ్మిది నెలల కాలానికి రావాల్సిన ఎరియర్స్ ప్రకటిం చాలని డిమాండ్ చేస్తున్నాం." – సచివాలయ ఉద్యోగు లుఉద్యోగు ల ఆందోళనపై స్పందించిన డోలా : సచివాలయ ఉద్యోగుల ఆందోళనపై మంత్రి డోలా శ్రీ బాలవీరాంజ నేయస్వామి స్పందించారు. ఉద్యో గుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. పాత బకాయిలు, ప్రమోషన్ల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అయితే ఆందోళనల పేరుతో కొందరు రాజకీయ లబ్ధి కోసం ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అసాంఘిక శక్తులు చొరబడి దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.'గతంలో ఇవ్వాల్సిన రెగ్యులరైజేషన్‌ను మా ప్రభుత్వమే అమలు చేసింది. ఉద్యోగుల డిమాండ్ మేరకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఫైల్‌ను ఆర్థికశాఖకు పంపాం. నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధించే బాధ్యత మాది. సిబ్బంది కొరత ఉన్నప్పుడు ఒకరికొకరు సేవలు అందించేలా డీసెంట్రలైజ్ చేశాం. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశం మా ప్రభుత్వానికి లేదు. ఉద్యోగులకు ఆటోమేటిక్ లీవ్స్ సాంక్షన్ విధానం తీసుకొచ్చాం. ఉన్నతాధికారి స్పందించకున్నా 2 రోజుల సీఎల్‌లు మంజూరు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు 14 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చాం. మిగతా వారికి కూడా రాబోయే నెల రోజుల్లో ప్రమోషన్లు కల్పిస్తాం. సర్కార్ సానుకూలంగా ఉన్నా ఉద్యోగులను కొందరు రెచ్చగొట్టడం సరికాదు. త్వరలో కొత్త పీఆర్సీ కమిషన్‌ను వేయబోతున్నామని' డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు.

ఎన్నికల సంఘం ఏకగ్రీవ వివరణతో అన్ని అపోహలకు తెరపడింది:

అమరావతి, కేంద్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవంగా ఇచ్చిన వివరణతో ఎన్నికల వ్యవస్థపై ఉన్న అపోహలకు తెరపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎస్.ఎస్.సంధు, వివేక్ జోషి నేతృత్వంలోని ఈసీ వివరణ రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను మరోసారి చాటిం దన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై నిర్ణయాలు నిబంధనల ప్రకారం సమష్టిగా తీసుకుంటారని స్పష్టం చేశారు. స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ పై అంతర్జాతీయ విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు దురదృష్టకరమని చంద్రబాబు ఆక్షేపించారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములను నాయకులు హుందాగా స్వీకరించాలని సూచించారు. రాజ్యాంగ సంస్థలపై గౌరవం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని కాపాడటం అన్ని



పార్టీల నాయకుల సమష్టి బాధ్యత అని సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా తెలిపారు.అసలేం జరిగిందంటే? : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) విధానంలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న నివేదికలు దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న వేళ, కేంద్ర ఎన్నికల సంఘం అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. నేడు(శనివారం) మధ్యాహ్నం 3 గంటలకు నిర్వాచన్ సదన్‌లో జరిగిన సమావేశంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్నారు.ఈ భేటీ అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) సర్ ప్రక్రియ, కమిషన్ తీసుకునే నిర్ణయాలు, ఫారం- 6 సహా పలు అంశాలపై వివరణ ఇచ్చింది. దేశవ్యాప్తంగా చేపట్టిన ూ×= కు సంబంధించిన అన్ని ఉత్తర్వులు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే జారీ అయ్యాయని ఈసీ స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు సంధు, జోషి కేబినెట్ సెక్రటరీకి పంపిన లేఖలు పోల్ ప్యానెల్ లేదా ఐటీ విభాగానికి సంబంధించిన విధానపరమైన నిర్ణయం కాదని ఎన్నికల సంఘం వివరించింది. ఆ లేఖలు కేవలం డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న ఒక అధికారి పనితీరు, విధుల కేటాయింపునకు సంబంధించినవని క్లారిటీ ఇచ్చింది.ఉత్తర్వులపై ఈసీ వివరణ : దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ నిర్వహించడానికి 2025 జూన్ 24న జారీ చేసిన ఉత్తర్వులకు కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని ఈసీ పేర్కొంది. బిహార్‌లో ప్రారంభమైన ఈ ప్రక్రియను బంగాల్‌తో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించినట్లు తెలిపింది. ఈ సర్ ఉత్తర్వులను 2026, మే 27న సుప్రీం కోర్టు సమర్థించిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలానే 2025 అక్టోబర్ 27న 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు, 2026 మే 14న మరో 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ూ×= షెడ్యూల్ జారీ చేసినప్పటికీ అవన్నీ కూడా ఈసీ ఏకగ్రీవ ఆమోదంతోనే జరిగాయని తెలిపింది. మూడో దశలో మిగిలిన 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తుది ఓటర్ల జాబితా వచ్చాకే మొత్తం ఓటర్ల సంఖ్యపై స్పష్టత వస్తుందని ఈసీ వెల్లడించింది.

గుండెపోటుతో సీఐ మృతి.. హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి.

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బందోబస్తు విధులకు హాజరైన నున్న పోలీస్ స్టేషన్ సీఐ అహ్మద్ అలీ గుండెపోటుతో మృతిచెందారు. విజయవాడ గాంధీనగర్‌లోని ధర్నా చౌక్ వద్ద సచివాలయ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కొంతమంది నిరసనకారులను అరెస్టు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో ఆందోళనకారులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. నిరసనకారులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న సీఐ అహ్మద్ అలీ ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన సహచర పోలీసులు ఆయనను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్సపొందుతూ అహ్మద్ అలీ మృతిచెందారు. అప్పటివరకు తమతో కలిసి బందోబస్తు విధుల్లో పాల్గొన్న సీఐ మృతిచెందిన విషయం తెలిసి పోలీసు సిబ్బంది దిగ్భ్రాంతికి లోనైయ్యారు. సీఐ అకస్మాత్తుగా

మరణించడంతో పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.సీఐ అహ్మద్ అలీ ఆకస్మిక మృతిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉండగానే అస్వస్థతకు గురై మృతిచెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలందించే పోలీసు కుటుంబంలో సమర్థవంతమైన అధికారిని కోల్పోవడం బాధాకరమని హోంమంత్రి అన్నారు. ఈ సందర్భంగా అహ్మద్ అలీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ప్రభుత్వం వారి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు.. సిట్ ఎదుట ఏ4 సురేశ్ లొంగుబాటు

విజయవాడ,
గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4గా ఉన్న సురేశ్.. సిట్ కార్యాలయంలో లొంగిపోయాడు. సాయికృష్ణ మృతి అనంతరం చోటుచేసుకున్న పరిణామాల్లో సురేశ్ పాత్రపై ఇప్పటికే పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాయికృష్ణ మృతదేహం మాయంచేసిన వ్యవహారంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు రావడంతో.. ఆ దిశగా సిట్ అధికారులు విచారణ చేపట్టారు.మరోవైపు.. సీఐ నాగరాజుకు సురేశ్ సన్నిహితుడిగానూ ఉన్నట్లు సమాచారం. సాయికృష్ణ కుటుంబ

సభ్యులతో సెటిల్‌మెంట్ చేసేందుకూ సురేశ్ యత్నించినట్లు ఆరోపణలున్న నేపథ్యంలో.. ఆ వ్యవహారంపైనా దర్యాప్తు అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. కస్టోడియల్ డెత్‌కు దారితీసిన పరిస్థితులు, అనంతరం మృతదేహం మాయం కావడానికి కారణాలు, ఈ పరిణామాల్లో సురేశ్ పాత్ర ఎంతమేరకు ఉందనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. విచారణ అనంతర మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

ఈవీ బస్సులు రోడ్డెక్కేది ఎప్పుడో ఆర్టీసీకి లోపించిన ప్రణాళిక

అమరావతి: స్త్రీ శక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగినా , కొత్త బస్సులను ప్రవేశపెట్టాల్సి ఆర్టీసీ తాపీగా అడుగులు వేస్తోంది. ఆక్యుపెన్సీ రేషియో 86 నుంచి 87 శాతానికి చేరడం, 15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్ చేస్తుండటం వల్ల సంస్థలో బస్సులు తగ్గిపోతున్నాయి. వాటి స్థానంలో కొత్తవి తీసుకురావడంపై యాజమాన్యం చురుకుగా వ్యవహరించడం లేదు. డీజిల్ బస్సుల స్థానంలో అన్నీ విద్యుత్ ఏసీ బస్సులే తీసుకోవాలని ప్రభుత్వం గతంలోనే స్పష్టంచేసినా కొత్త బస్సులను రోడ్డెక్కించడంలో ఆర్టీసీ ప్రణాళికబద్ధంగా నడుచుకోవడం లేదు.ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం కింద కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ రాష్ట్రానికి 750 విద్యుత్ బస్సులను కేటాయించింది. టెండర్లు పిలిచి, పుణేకు చెందిన పినాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థకు రాష్ట్రంలో విద్యుత్ బస్సులను అద్దె ప్రాతిపదికన నడిపే బాధ్యతల్ని అప్పగించింది. విజయవాడ విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2 డిపోలకు 100 చొప్పున, విశాఖలోని గాజువాక, సింహగిరి, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి, తిరుపతిలో మంగళం, కర్నూలు-2, కడప, అనంతపురం డిపోలకు 50 చొప్పున విద్యుత్ బస్సులు కేటాయించారు.వీటిలో 300 బస్సులు ఈ ఏడాది జులై ఆఖరుకు గాజువాక, సింహపురి, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళం, కడప డిపోలకు చేరుకునేలా, మిగిలిన 450 బస్సులు ఆగస్టు చివరి నాటికి మిగిలిన డిపోలకు వచ్చేలా ఆర్టీసీ అధికారులు గతంలో ప్రణాళికను

రూపొందించారు. ఇప్పటివరకు 20 బస్సులే వచ్చాయి. వాటిని విశాఖలో వివిధ ప్రాంతాల నుంచి భోగాపురం విమానాశ్రయానికి నడుపుతున్నారు.పనుల్లో ఆలస్యం: విద్యుత్ బస్సులకు ఎంపిక చేసిన 12 డిపోల్లో మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది. ఛార్జింగ్ సౌకర్యంతో పాటు, హెచ్‌టీ విద్యుత్ లైన్‌ను డిపోల వరకు తీసుకురావడం, సబ్‌స్టేషన్‌ల నిర్మాణంతో పాటు ఇతర సదుపాయాలను కల్పించాలి. వీటిలో సివిల్ పనులకు రూ.65.41 కోట్లు, విద్యుత్ పనులకు రూ.79.89 కోట్లను కేంద్రం కేటాయించింది. టెండర్లు పిలిచి, గుత్తేదార్లకు పనులు అప్పగించారు. ఇవి వేగంగా జరగకపోవడం విద్యుత్ బస్సులు రావడానికి ప్రధాన అవరోధంగా మారింది. ఈ పనులు ఇప్పుడప్పుడే పూర్తయ్యేలా లేవు.ఆర్టీసీలో అన్నీ ఏసీ బస్సులే: విద్యుత్ బస్సులకు ప్రత్యామ్నాయంగా 500 సీఎన్‌జీ నాన్-ఏసీ బస్సుల కొనుగోలుకు ఆర్టీసీ 4 నెలల కిందట టెండర్లు పిలిచింది. ఇటీవలే బిడ్లు తెరిచి, బస్సుల తయారీ కంపెనీలను ఎంపిక చేసింది. సీఎన్‌జీ నాన్-ఏసీ బస్సులకు ఆర్డర్ ఇవ్వబోతున్నట్లు ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. ఆర్టీసీలో అన్నీ ఏసీ బస్సులే ఉండాలని ముఖ్యమంత్రి గతంలో స్పష్టంగా చెప్పడంతో నాన్-ఏసీ బస్సులు ఎందుకు తీసుకుంటున్నారని సీఎంవో ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో ఆ టెండర్లను రద్దు చేశారు.అవస్థలు పడుతున్న ప్రయాణికులు: తాజాగా సీఎన్‌జీ ఏసీ బస్సుల కోసం టెండర్లు పిలిచారు. వచ్చేనెలలో వీటిని తెరిచి, బిడ్లు ఖరారు చేసేందుకు రెండు, మూడు నెలల సమయం పడుతుంది. ఆర్డర్ ఇచ్చాక బస్సులు సిద్ధమై వచ్చేసరికి, మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. 15 ఏళ్లు దాటిన ఆర్టీసీ బస్సులను కేంద్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం స్క్రాప్ చేస్తున్నారు. ఈ ఏడాది 936, వచ్చే ఏడాది 1,100 బస్సులను స్క్రాప్ చేస్తారు. స్త్రీ శక్తి పథకంతో పెరిగిన రద్దీ, స్క్రాప్ అవుతున్న బస్సుల స్థానంలో కొత్తవి తీసుకోవడంలోనూ ఆలస్యమవుతోంది. దీంతో ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో బస్సులు చాలక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

'చలో విజయవాడ' ధర్నాలో పాల్గొంటే క్రిమినల్ కేసులు

విజయవాడ, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రేపు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రవ ానికి ఎలాంటి అనుమతి లేదని పోలీస్? యంత్రాంగం స్పష్టం చేసింది. విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో ధర్నా, ర్యాలీలకు, ఇతర నిరసన కార్యక్రమాలకు అనుమతులు లేవని వెస్ట్ జోన్ డీసీపీ రామక్రిష్ణ స్పష్టం చేశారు. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావే శంలో డీసీపీ రామకృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ధర్నా, ఇతర నిరసన కార్యక్రమాలకు అనుమతులు నిరాకరిస్తున్నామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలో బీఎస్?ఎస్? సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని డీసీపీ రామకృష్ణ చెప్పారు. సుమారు 900 వరకు వినాయకుడి

విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం ఉన్నందున పోలీసు సిబ్బంది శాంతిభద్రతలు, ట్రాఫిక్ పనుల్లో ఉంటారని డీసీపీ గుర్తు చేశారు. ఈ పరిస్థితి దృష్ట్యా ప్రజలకు అసౌకర ్యం కలగకుండా ఉండేందుకు సచివాలయ ఉద్యోగుల ధర్నాకు అనుమతి నిరాకరిస్తున్నట్లు చెప్పారు. అనుమతి లేకుండా ధర్నాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు చేపడతామని డీసీపీ రామకృష్ణ హెచ్చరించారు. కాకినాడ, పల్నాడు, నంద్యాల జిల్లాల ఎస్పీలు మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తరలి వెళ్లడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘి ంచడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో అరెస్టులు కూడా చేస్తామన్నారు. పరిస్థితిని అర్థం చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు.'చలో విజయవాడకు ఎలాంటి అనుమతులు లేవు. ఎవరైనా విధులను వీడి ధర్నాలో పాల్గొనాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాల్సి ఉం టుంది. రూల్స్ అతిక్రమించి ఎవరైనా నిరసన లో పాల్గొంటే వారిపైనా కఠినమైన క్రిమినల్ చర్యలుంటాయి. వాయుగుండం కారణంగా రాష్ట్రమంతటా అత్యవసర సేవలు కొనసాగుత ున్నాయి. ఈ సమయంలో ధర్నాలు చేయడాన్ని పోలీసు, ప్రభుత్వ యంత్రాంగం వ్యతిరేకిస్తుంది.'

ఏపీలో 196 ఏఎస్‌వో ఖాళీ భర్తీకి నోటిఫికేషన్ విడుదల

అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిద్వారా 196 ఖాళీలను భర్తీ చేయనుంది. అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. నవంబర్ 2 వకు కొనసాగుతుంది.పోస్టులుఏపీ ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్ సర్వీస్. మొత్తం 196 పోస్టులను నింపనుంది.అర్హతలుఅభ్యర్థులు స్టాటిస్టికల్ సబ్జెక్టుతో డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులు. స్టాటిస్టికల్ ఒక సబ్జెక్టుగా మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులతో డిగ్రీ చదివినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.ఎంపికసింగిల్ లెవల్ కంప్యూటర్ బేస్డ్ రిటన్ టెస్ట్ , కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. రాత పరీక్ష పేపర్-1లో 150 (జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ) ప్రశ్నలు, 150 మార్కులు, పేపర్-2లో 150 (ఎకనామిక్స్, అకౌంటింగ్, కంప్యూటర్స్ అండ్ స్టాటిస్టిక్స్) ప్రశ్నలు, 150 మార్కులు ఉంటాయి.ఎంపికైనవారికి నెలకు జీతం రూ. 37,640 -- 1,15,500 వరకు ఉంటుంది.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com